30న ప్రజా విజయోత్సవాలు

అమిస్తాపూర్‌లో సభాస్థలి వివరాలు తెలుసుకుంటున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

- హాజరుకానున్న సీఎం రేవంత్‌రెడ్డి
- ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి జూపల్లి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్/ భూత్పూర్, నవంబర్ 24 : ఈనెల 30న ప్రజా విజయోత్సవ బహిరంగ సభ అమిస్తాపూర్‌లో నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌లో ఉమ్మడి జిల్లా ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారన్నారు. అనంతరం భూత్పూరు మండలం అమిస్తాపూర్‌లో రైతు సదస్సు నిర్వహించే స్థలాన్ని రాష్ట్ర మంత్రి జూపల్లి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, కలెక్టర్ విజయేందిరబోయి, ఎమ్మెల్యేలు శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మేఘారెడ్డిలతో కలిసి పరిశీలించారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

- అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్

డైనింగ్‌హాల్ పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, నవంబర్ 24 : మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం భగీరథకాలనీ సమీపంలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలను అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ ఆదివారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంట గదులు, డైనింగ్ హాల్స్ పరిశీలించారు. పరిసరాలు పరిశుభ్రతపాటిస్తూ కచ్చితంగా నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి శంకరాచారి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల పర్యటనతో ఎంతో మేలు

నర్సరీని పరిశీలిస్తున్న అధికారులు

నవాబ్‌పేట, నవంబర్ 24 : గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించడం వల్ల ఎన్నో అనుభవాలు ఎదురవుతున్నాయని శిక్షణ సివిల్ సర్వీస్ అధికారులు శరణ్‌గోపీనాథ్, కుమార్ శుభం, సౌమ్యామిశ్రా, విశాఖగుప్తా, అశుతోష్‌గుప్తా పేర్కొన్నారు. మండలంలోని తీగలపల్లిలో ట్రైనీ అధికారుల బృందం ఆదివారం పర్యటించింది. ఈ సందర్భంగా గ్రామస్తులతో కలిసి పర్యటించి ప్రభుత్వ కార్యాలయాలు, పారిశుధ్యం, డ్రెయినేజీలు, సీసీ రోడ్లు, నర్సరీ, సెగ్రిగేషన్ షెడ్లను పరిశీలించి మాట్లాడారు. క్షేత్రస్థాయిలో తెలుసుకునే విషయాలు తమకు విధి నిర్వహణలో ఎంతో ఉపకరిస్తాయని చెప్పారు. గ్రామ ప్రజలు, నాయకులు, అధికారులు తమకు ఎంతగానో సహకరిస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి శంకరాచారి, ఎంపీడీవో జయరాంనాయక్, ఎంపీవో భద్రునాయక్, ఏఈ షమీయుల్లాఖాన్, ఏపీఎం జీవరత్నం, మాజీ సర్పంచులు బాలకిష్టయ్య, జంగయ్య, నాయకులు చెన్నయ్య, ఆశన్న, రాజు, పంచాయతీ కార్యదర్శి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

వివరాలు పక్కాగా నమోదు చేయాలి

మహబూబ్‌నగర్ జిల్లా వివరాలు నివేదిస్తున్న కలెక్టర్ విజయేందిరబోయి

నారాయణపేట వీసీలో పాల్గొన్న కలెక్టర్ సిక్తా పట్నాయక్ తదితరులు

- వలస వెళ్లిన వారి వివరాలు సేకరించాలి
- వీసీలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, నవంబర్ 24 : సమగ్ర కుటుంబ సర్వేలో ప్రతి కుటుంబం వివరాలు కచ్చితంగా వందశాతం పొందుపర్చాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జిల్లా అధికారులకు సూచించారు. ఆదివారం ఆయన హైదరాబాద్ నుంచి కలెక్టర్ విజయేందిరబోయి, అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సర్వే డేటా ఎంట్రీ అత్యంత కీలకమైనదన్నారు. ముఖ్యమంత్రి వలస వెళ్లిన, డోర్‌లాక్ ఉన్న ఇళ్ల కుటుంబాలకు సంబంధించిన వారి వివరాలు ఫోన్‌కాల్ సేకరించాలని సూచించారు. వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో కొన్ని చోట్ల ఫుడ్‌పాయిజనింగ్ కేసులు నమోతవుతున్నాయని, వీటి నియంత్రణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. విద్యాలయాలు పరిశుభ్రంగా ఉండేలా తగిన చర్యలు తీసుకోవడంతోపాటు శుద్ధజలం అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. సమావేశంలో జెడ్పీ సీఈవో వెంకట్‌రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

28లోగా డేటా ఎంట్రీ పూర్తికి చర్యలు

నారాయణపేట టౌన్, నవంబర్ 24 : జిల్లాలో ఇప్పటికే 95.5శాతం సమగ్ర కుటుంబ సర్వే పూర్తయ్యిందని కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. ఆదివారం ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై కలెక్టర్లతో నిర్వహించిన వీసీలో కలెక్టర్ సిక్తాపట్నాయక్ పాల్గొని మాట్లాడారు. ఈనెల 28వ తేదీలోగా కుటుంబ సర్వే డాటా ఎంట్రీని పూర్తి చేస్తామని తెలిపారు. వీసీలో అదనపు కలెక్టర్ బెన్‌షాలోమ్, ట్రైనీ కలెక్టర్ గరిమనరుల పాల్గొన్నారు.

శిథిలావస్థలో కిష్టాపూర్ పంచాయతీ భవనం

ధన్వాడ, నవంబర్ 24 : మండలంలోని కిష్టాపూర్ గ్రామ పంచాయతీ భవనం శిథిలావస్థకు చేరుకున్నది. కేసీఆర్ ప్రభుత్వంలో నారాయణపేట మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి రూ.25లక్షలు మంజూరు చేశారు. స్థల వివాదం ఏర్పడడంతో నిర్మాణం ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా మారింది. పాత భవనం ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొన్నది. నూతన భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

శిథిలావస్థలో ఉన్న కిష్టాపూర్ పంచాయతీ భవనం

రాష్ట్రస్థాయి మహిళా కబడ్డీ జట్టు ఎంపిక

జడ్చర్లలో ఫుట్‌బాల్ పోటీలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్న నిర్వాహకులు

మహబూబ్‌నగర్ అర్బన్, నవంబర్ 24 : జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో ఆదివారం రాష్ట్రస్థాయి మహిళా కబడ్డీ జట్టును ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కబడ్డీ సంఘం ప్రధాన కార్యదర్శి కురుమూర్తిగౌడ్, కోశాధికారి ఉమామహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఎంపికైన క్రీడాకారులు డిసెంబర్ 7 నుంచి 10వ తేదీ వరకు హైదరాబాద్ లాల్‌బహదూర్ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో బాలరాజయ్య, పాపారాయుడు, నర్సింహులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఫుట్‌బాల్ పోటీలు

జడ్చర్ల, నవంబర్ 24 : ఈనెల 25 నుంచి 27వ తేదీ వరకు రాష్ట్రస్థాయి 68వ ఫుట్‌బాల్ పోటీలను జడ్చర్లలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఉమ్మడి 10 జిల్లాల నుంచి బాల బాలికల జట్లు ఈ పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఫుట్‌బాల్ పోటీలు బాలురకు జడ్చర్లలోని మినీ స్టేడియంలో నిర్వహించనుండగా, బాలికలకు జడ్చర్లలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఫుట్‌బాల్ పోటీలను నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు.

జిల్లా కవులకు సాహితీ పురస్కారాలు

సాహితీ పురస్కారాలు అందుకున్న కవులు

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), నవంబర్ 24 : చిన్న చింతకుంట మండలంలోని కురుమూర్తి స్వామి దేవస్థానం సన్నిధిలో బెల్లం సత్యమ్మ స్మారక ట్రస్ట్, కురుమూర్తి స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో పాలమూరు జిల్లా కవులకు సాహితీ పురస్కారాల ప్రధాన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అమ్మాపూర్ సంస్థానాదీశుల వారసుడు రాజా శ్రీ రాంభూపాల్ హాజరై కవులకు పురస్కారాలు అందజేశారు. ఆలయ చైర్మన్ గోపర్దన్‌రెడ్డి, ఈవో మదనేశ్వర్‌రెడ్డి, ప్రముఖ కళాకారుడు సాయిలు, కాళోజీ పురస్కార గ్రహీత కోట్ల వెంకటేశ్వర్‌రెడ్డి, పాలమూరు సాహితీ అధ్యక్షుడు భీంపల్లి శ్రీకాంత్, జీహెచ్ ఎంసీ విశ్రాంత అధికారి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కందూరు రామలింగేశ్వరుడికి ప్రత్యేక పూజలు

కందూరు రామలింగేశ్వరస్వామికి అభిషేక పూజలు చేస్తున్న భక్తులు

మూసాపేట(అడ్డాకుల), నవంబర్ 24 : దక్షణకాశీగా పేరుగాంచిన కందూరు రామలింగేశ్వరస్వామికి ఆదివారం భక్తులు అభిషేకాలు, అర్చనలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీకమాసం ముగిస్తుండడంతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కోనేరులో స్నానాలు ఆచరించి కార్తీక దీపాలను వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. కల్ప వృక్షాల నీడలో సేదతీరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు.

భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు

నారాయణపేట టౌన్, నవంబర్ 24 : గీతా జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని శిశుమందిర్ పాఠశాలలో ఆదివారం వీహెచ్‌పీ ఆధ్వర్యంలో మండల స్థాయి భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీహెచ్‌పీ నగర అధ్యక్షుడు నర్సింహులు మాట్లాడుతూ మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు డిసెంబర్ 1వ తేదీన మహబూబ్‌నగర్‌లో జరిగే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ నగర కార్యదర్శి ప్రవీణ్, కృష్ణారెడ్డి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మల్లేపల్లిలో గడ్డివాము దగ్ధం

ఊట్కూర్, నవంబర్ 24 : మండలంలోని మల్లేపల్లిలో ప్రమాదవశాత్తు గడ్డి వాముకు నిప్పంటుకొని దగ్ధమైన ఘటన చోటుచేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన రైతు వన్నప్ప మూడు ట్రాక్టర్ల వరిగడ్డిని కొనుగోలు చేసి గ్రామ శివారులో నిల్వ చేశాడు. ఆదివారం ప్రమాదవశాత్తు గడ్డికి నిప్పంటుకోగా, అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించగా, వారు వచ్చి మంటలను ఆర్పారు. కాగా, గడ్డి కాలిపోయి రూ.40వేలు నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు వాపోయాడు. ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

వర్కింగ్ జర్నలిస్టులు లైఫ్ సర్టిఫికెట్ అందించాలి

నారాయణపేట, నవంబర్ 24 : జర్నలిస్టుల కుటుంబాల్లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు సంక్షేమ నిధి నుంచి పెన్షన్ పొందుతున్న వారు లైఫ్ సర్టిఫికెట్ అందించాలని డీపీఆర్‌వో రషీద్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఇవ్వాల్సిన లైఫ్ సర్టిఫికెట్ నవంబర్ 30వ తేదీలోగా పెన్షన్‌దారులు తీసుకొస్తే అక్కడే లైఫ్ సర్టిఫికెట్ జారీ చేయడం జరుగుతుందన్నారు.

మరికల్‌లో రక్తదాన శిబిరం

మరికల్‌లో రక్తదానం చేస్తున్న దృశ్యం

మరికల్, నవంబర్ 24 : మండల కేంద్రంలో ఆదివారం విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. అయోధ్య రామమందిర నిర్మాణం 500 ఏండ్ల కల సాకారాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు విశ్వహిందూ పరిషత్ నాయకులు అనిల్‌కుమార్‌రెడ్డి, భజరంగ్‌దళ్ అధ్యక్షుడు రాజు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కస్పె గోవర్ధన్, రాంప్రకాశ్ గుప్తా, రవి, దేవేందర గౌడ్, వీరన్న, రామకృష్ణారెడ్డి, రామకృష్ణ, గోవర్ధన్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పరిమితికి మించి ప్రయాణికులను తరలించొద్దు

నారాయణపేట, నవంబర్ 24 : ఆటోలలో పరిమితికి మించి విద్యార్థులు, కూలీలను తరలించొద్దని ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాలరాజు అన్నారు. ఆదివారం పట్టణంలోని సత్యనారాయణ చౌరస్తాలో వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ పోలీసులకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ కానిస్టేబుల్ గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

నవాబ్ పేట మార్కెట్‌కు ఆర్ఎన్ఆర్ ధాన్యం

నవాబ్‌పేట, నవంబర్ 24 : నవాబ్‌పేట వ్యవసాయ మార్కెట్ యార్డుకు ఆదివారం భారీగా ఆర్ఎన్ఆర్ సన్నరకం వరిధాన్యం వచ్చింది. ఆదివారం ఒక్కరోజే మార్కెట్‌కు 11,306 బస్తాల సన్నరకం ధాన్యం వచ్చినట్లు మార్కెట్ కార్యదర్శి రమేశ్‌కుమార్ తెలిపారు. క్వింటాకు గరిష్టంగా రూ.2,852, కనిష్టంగా రూ.2,062 ధర పలికినట్లు తెలిపారు. దొడ్డురకం ధాన్యానికి గరిష్టంగా క్వింటాకు రూ.2270 ధర లభించినట్లు పేర్కొన్నారు. నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలన్నారు.

ప్రశాంతంగా ఎన్ఎంఎంఎస్ పరీక్షలు

నారాయణపేట రూరల్, నవంబర్ 24 : జిల్లా కేంద్రంలో ఆదివారం నేషనల్ మెరిట్ మీన్స్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్) పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. మొత్తం 4 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. గురుకుల-ఏ పాఠశాలలో 199 మందికి 191, గురుకుల-బి పరీక్ష కేంద్రంలో 199 మందికి 187, గ్రౌండ్ ఉన్నత పాఠశాలలో 199 మందికి 195, బాలికల పాఠశాలలో 199 మందికి 184 మంది విద్యార్థులు హాజరయ్యారు. మొత్తం 795 మంది విద్యార్థులకు గానూ 757 మంది హాజరుకాగా, 38 మంది గైర్హాజరైనట్లు పరీక్షల విభాగం అధికారి రాజేంద్రకుమార్, యాదయ్యశెట్టి తెలిపారు.

96.25శాతం హాజరు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, నవంబర్ 24 : మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని నాలుగు పరీక్షా కేంద్రాల్లో ఆదివారం ఎన్ఎంఎంఎస్ (నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్) పరీక్ష నిర్వహించారు. మొత్తం 640 మందికి గాను 616 మంది హాజరయ్యారని డీఈవో ప్రవీణ్‌కుమార్ తెలిపారు. పరీక్షా కేంద్రాలను ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ జి.కమలాకర్ కేంద్రాలను తనిఖీ చేశారు.

టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సులకు దరఖాస్తులు

టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సులు-2024కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈవో ప్రవీణ్‌కుమార్ తెలిపారు. 7వ తరగతి పాసైన అభ్యర్థులు లోయర్ పరీక్షకు, లోయర్ పాస్ అయిన అభ్యర్థులు హయ్యర్ పరీక్షకు అర్హులన్నారు. డ్రాయింగ్ లోయర్‌కు రూ.100, హయ్యర్‌కు రూ.150, టైలరింగ్, ఎంబ్రాయిడరీ లోయర్ రూ.150లు, టైలరింగ్ ఎంబ్రాయిడరీ హయ్యర్‌కు రూ.200లు చెల్లించాలని కోరారు. పూర్తి చేసిన దరఖాస్తు ఫారాలను డిసెంబర్ 9వ తేదీలోపు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ)లో చలాన్ రూపంలో చెల్లించాలని పేర్కొన్నారు.

రేపు కార్మికుల సమస్యలపై ధర్నా

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి

మహ్మదాబాద్, నవంబర్ 24 : కార్మికుల సమస్యలపై ఈనెల 26వ తేదీన మహబూబ్‌నగర్‌లో జరిగే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. 8గంటల పని విధానం అమలు చేయడం లేదని, కనీస వేతనాలు రూ.26వేలు ఇవ్వాలన్నారు. గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.18వేల వేతనంతోపాటు కార్మికులను పర్మినెంట్ చేసి పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలపై ఈ నెల 26వ తేదీన నిర్వహించనున్న ధర్నాకు హాజరు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శివరాములు, రఘు, వెంకటమ్మ, రాములు, కిష్టయ్య, వెంకటమ్మ, సత్యమ్మ, నాగమణి, మొగులమ్మ, సంజమ్మ, రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాటం

ఊట్కూర్, నవంబర్ 24 : సమాజంలో అనేక సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారని, మార్క్సిజ సిద్ధాంతమే మార్గమని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కృష్ణ అన్నారు. ఆదివారం మండలంలోని బిజ్వార్‌లో లెనిన్ శత వర్ధంతి సందర్భంగా శిక్షణా తరగతులను నిర్వహించారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాము, నాయకులు సలీం, కాశీనాథ్, కిరణ్, యాదగిరి, భగవంతు, ఈశ్వర్, భుట్టో పాల్గొన్నారు.

నేటి మహధర్నాను జయప్రదం చేయాలి

మహబూబ్‌నగర్ అర్బన్, నవంబర్ 24 : కార్మిక, కర్షకులపై బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా మంగళవారం మహాధర్నా నిర్వహిస్తుమని జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ఆదివారం ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం నుంచి తెలంగాణ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి అక్కడే మహధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు.

రేపు బైక్ ర్యాలీ

మక్తల్, నవంబర్ 24 : కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 26న నారాయణపేటలో బైక్ ర్యాలీ, సభను నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఆంజనేయులు పిలుపునిచ్చారు. ఆదివారం క్యాక్రమ కరపత్రాలను విడుదల చేశారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటం

మాట్లాడుతున్న అల్వాల్‌రెడ్డి

జడ్చర్ల, నవంబర్ 24 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను ప్రతిఘటించాలని ఈనెల 22 నుంచి రైతు సంఘం ఆధ్వర్యంలో జీపుజాత చేపట్టారు. ఈ జీపుజాత ఆదివారం జడ్చర్లకు చేరుకున్నది. ఈ సందర్భంగా కళాకారులు ఆటపాటలతో రైతుల సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకుడు కృష్ణయ్య, రైతుసంఘం అధ్యక్షుడు భీమయ్య, సంతోష్, వెంకటేశ్, గోపాల్, నర్సింహ, మధు, యాదయ్య తదితరులు ఉన్నారు.

30న పాలమూరులో ధార్మిక సభ

పాలమూరు, నవంబర్ 24 : పట్టణంలోని అన్నపూర్ణగార్డెన్స్‌లో ఈనెల 30వ తేదీన ధార్మిక సభను నిర్వహించనున్నట్లు వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు మద్ది యాదిరెడ్డి వెల్లడించారు. సభలో ప్రముఖ అధ్యాత్మిక ప్రవచనకర్త బ్రహ్మశ్రీ గరికపాటి నరసింహారావు పాల్గొంటారన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

సమస్యల పరిష్కారానికి కృషి

నారాయణపేట, నవంబర్ 24 : పట్టణంలోని 3వ వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మాజీ కౌన్సిలర్ నారాయణమ్మ అన్నారు. పట్టణంలోని సింగార్‌బేస్‌లోని ప్రధాన రోడ్డుపై గుంత ఏర్పడడంతో ఆదివారం నారాయణమ్మ సొంత ఖర్చులతో గుంతకు మరమ్మతు చేపట్టారు. ఈ సందర్భంగా వీధి ప్రజలు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.

దివ్యాంగులకు పింఛన్ పెంచాలి

ధన్వాడ, నవంబర్ 24 : దివ్యాంగులకు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ వెంటనే పింఛన్ పెంచి ఇవ్వాలని దివ్యాంగులు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. దివ్యాంగులకు కేసీఆర్ సర్కారులో ఇచ్చే పింఛన్‌కు రూ.2వేలు పెంచి ఇస్తామని హామీ ఇచ్చి ఏడాది గడుస్తున్నా నోరు మెదపకపోవడం విచారకరమన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పింఛన్ పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రంగయ్య, వెంకటేశ్, పెంటయ్య, బాలయ్య, తిమ్మయ్య, కొండయ్య పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Yalal Village కి చెందిన G. Anjaneyulu S/o Raju, aged 20 years, Occ: Business, R/o H.No.6-119, Yalal Village, K.V. Ranga Reddy Dist., **Applicant / Borrower** Golla Chandrakala D/o Basaiah, aged 38 years, Occ: House hold, R/o H.No. 6-119, Yalal Village, K.V.Ranga Reddy Dist., **Co-applicant / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు. **ఆస్తి వివరాలు:** All that the part and parcel of Non agriculture land in Sy.No. 971/A/A/A/1/1 extent Ac.0-0134 gts., equivalent to 162.15 Sq.yards, ward No.1, block no.7 situated within the limits of Kosgi 'X' Road, Mahabubnagar. **హద్దులు: East :** Non agriculture land of Chakali Kistanna, **West:** 15ft. road, **North:** remaining non agriculture land, **South:** Non agriculture land of A. Shiva Kumar.

K. CHANDRA MOULI B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Marikal Village కి చెందిన Polemoni Ravi Kiran S/o P. Shyamalappa, aged 31 years, Occ: Agriculture, R/o H.No.6-72, Patel road, Marikal Village & Mandal, Narayanpet Dist. **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు. **ఆస్తి వివరాలు:** All that the part and parcel of Non agriculture land in Sy.No. 205/Ye/2/2 extent Ac.0-03 gtrs., equivalent to 303.50 Sq. yards, situated within the limts of Marikal Village & Mandal, Narayanpet Dist. **హద్దులు: East :** Land of P. Ravi Kiran- **West:** Land of P. Anand Kumar, **North:** Marikal to Narayanpet R&B Road, **South:** Remaining land of P. Sunitha.

K. CHANDRA MOULI B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

డిసెంబర్ 6 నుంచి బొడ్రాయి పండుగ

మాట్లాడుతున్న చైర్మన్ బస్వరాజ్‌గౌడ్

భూత్పూర్, నవంబర్ 24 : డిసెంబర్ 6, 7, 8తేదీల్లో బొడ్రాయి పండుగను నిర్వహిస్తున్నట్లు మున్సిపాలిటీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ తెలిపారు. ఆదివారం స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తుల ఆమోదంతో డి సెంబర్ 6,7,8 తేదీల్లో బొడ్రాయితోపాటు గ్రామంలో ఆంనేయస్వామి ఆలయ ప్రాంగణంలో,